క్లుప్తంగా

వైద్య సేవలు అందుతున్నాయా?


వైద్య సేవలపై ఆరా తీస్తున్న కేంద్ర కమిటీ సభ్యులు

కూడేరు: గొటుకూరులోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో వైద్య సేవలు బాగా అందుతున్నాయా అని జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు (ఎన్‌క్యూఏఎస్ నేషనల్ క్వాలిటీ) కేంద్ర కమిటీ బృందం సభ్యులు డాక్టర్ సుమిత్రా, డాక్టర్ మురుగేష‌న్‌లు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలు, సిబ్బంది డ్రస్ కోడ్, ఓపీ సేవలు, సీజనల్ వ్యాధులబారిన పడకుండా ముందస్తు చర్యలు ఏమి తీసుకుంటున్నారో ఆరా తీశారు. ప్రసవాలు, రక్త పరీక్షలు, గర్భిణులకు వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు స్టీఫెన్, మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ, ఎంఎల్‌హెచ్‌పీలు చంద్రకళ, మీనాక్షి, హెల్త్ అసిస్టెంట్లు వసుంధర, బాను, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రూ.6.34 లక్షల విద్యుత్ సామగ్రి సరఫరా

కూడేరు: మనబడి నాడు–నేడు పథకం కింద రెండో విడతలో మండలంలో 22 పాఠశాలల్లో, 5 అంగన్‌వాడీ కేంద్రాలు, కేజీబీవీలో అభివృద్ధి పనులను చేపడుతోంది. అందులో విద్యుత్ సౌకర్యానికిగాను శనివారం ప్రభుత్వం రూ.6.34 లక్షల విలువ చేసే విద్యుత్ సామగ్రిని మండలానికి సరఫరా చేసింది. కూడేరు ఎమ్మార్సీకి చేర్చారు.సామగ్రిని ఆయా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేస్తామని సీఆర్పీలు రమణ, శివ, ఆదిలక్ష్మీ, అకౌంటెంట్ అంజిబాబు తెలిపారు.

రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

కుందుర్పి: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో


ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న అధికారులు

జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు తహసీల్దార్ హనుమంతు, డీటీ తిప్పేస్వామి శనివారం అందించారు. కుందుర్పిలో 84 మంది, అప్పిలేపల్లిలో 11 మంది, మహంతపురంలో 9 మంది, మలయనూరులో ముగ్గురు, కొలిమిపాళ్యం 29 మంది, తెనగల్లు 71 మందికి ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. జెడ్పీటీసీ సభ్యుడు రాధా స్వామి, ఎంపీపీ కమలమ్మ, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, సర్పంచులు మారుతేశ్వరి, గోవిందమ్మ, జగన్, గంగాధర, మమత పాల్గొన్నారు.

మళ్లీ జగనే సీఎం కావాలి

కణేకల్లు: అన్ని వర్గాల ప్రజల జీవితాలు బాగుపడాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అంబాపురం, గెనిగెర, జక్కలవడికి, కె.కొత్తపల్లి గ్రామాల్లో మెట్టు విశ్వ విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, గెనిగెర, జక్కలవడికి సర్పంచులు భాస్కర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్ పర్సన్ ఉషారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మారెడ్డి, పర్వతరెడ్డి, అశోక్, బోయ జనార్దన్, గొల్ల గోపాల్, గౌని రాజశేఖర్‌రెడ్డి, సీతారామిరెడ్డి, గిర్రప్పరెడ్డి, భీమిరెడ్డి, టైలర్ వెంకటేశులు, బోయ బలరాం, బోయ రామకృష్ణ, కొత్తపల్లి రామ్మోహన్‌రెడ్డి, రామాంజనేయులు, శివయ్య, కుండా హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

ఉరవకొండ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయ హుండీ కానుకల లెక్కించారు. ఈఓ అంగడాల కృష్ణయ్య, ఉరవకొండ అర్బన్ సీఐ తిమ్మయ్య, వీఆర్‌ఓ కృష్ణకాంత్, సర్పంచ్ ధనుంజయ, ఉపసర్పంచ్ ఎర్రిస్వామి, గ్రామపెద్దలు అర్చకులు ప్రకాష్‌స్వామి ఆధ్వర్యంలో లెక్కించారు. 2023 జనవరి 7 నుంచి 2024 ఫిబ్రవరి 24 వరకు హుండీ కానుకల మొత్తం రూ. 1,54,029 వసూలు అయ్యింది. కార్యక్రమంలో వన్నూర్‌స్వామి, తిప్పేస్వామి, నాగేంద్ర, లింగన్న, రామాంజనేయులు, రాజశేఖర్, మల్లికార్జున, గోవిందు, శివ తదితరులు పాల్గొన్నారు.

యువతీ యువకులకు ఉచిత శిక్షణ

కళ్యాణదుర్గం: ఏపీ సీడాప్– జిల్లా గ్రామీణాభివృద్ధి సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు సేల్స్ సూపర్ వైజర్ కోర్సులో నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వైకేపీ ఏరియా కోఆర్డినేటర్ రాధారాణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఆర్‌టీఎఫ్ స్కిల్ కాలేజ్‌లో రిటైల్ సేల్స్ సూపర్‌వైజర్స్, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్‌లో శిక్షణ ఇచ్చి ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 27వ తేదీన కళ్యాణదుర్గంలోని మానస మండల సమాఖ్య కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు ఓబులేసు సెల్: 8247885109, సావిత్రమ్మ సెల్: 6304049368 లో సంప్రదించాలన్నారు.

ప్రజలకు ఆరోగ్య భాగ్యం

దబ్బుంటేనే ధనవంతుడు అని అనుకుంటాం.. ప్రస్తుత కాలంలో డబ్బు కన్నా ఏ జబ్బూ లేని వాడే ధనవంతుడు. చిన్న జబ్బు చేసినా వైద్య ఖర్చులు రూ.వేలల్లో ఉంటోంది. పేదలు ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు పొందే స్థోమత లేక అష్టకష్టాలు పడాల్సివస్తోంది. వైఎస్సార్ సీపీ అధికారంలోకొచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పట్టణాలకు వెళ్లనవసరం లేకుండా పంచాయతీ పరిధిలోనే వైద్యసేవలు అందిస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రతి పల్లెలోనూ వైద్యసేవలు అందించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. – కూడేరు:

- జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యానికి భద్రత
- ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం పెద్దపీట
- ప్రజల ముంగిటకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు


కూడేరు మండలం జల్లిపల్లిలో వైద్యం కోసం తరలివచ్చిన ప్రజలు (ఫైల్)


కూడేరులో ఉచితంగా మందులు అందిస్తున్న వైద్య సిబ్బంది (ఫైల్)

పేదల ఆరోగ్యానికి భద్రత..

గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణులతో వైద్య సేవలు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంకో అడుగు ముందుకేసి 'జగనన్న ఆరోగ్య సురక్ష' అమలులోకి తెచ్చారు. ఆరు నెలలకోసారి సచివాలయాల పరిధిలోనే వైద్య నిపుణులతో ప్రజలకు వైద్య సేవలందిలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యానికి భద్రత లభించింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండో విడత జనవరి 2 నుంచి ప్రారంభమైంది.

ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు..

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించే 15 రోజులు ముందు వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. శిబిరంలో కంటి, గైనిక్, గుండె, ఇతర వైద నిపుణులు రోగులను పరీక్షించి, వైద్య సేవలందిస్తున్నారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు రెఫర్ చేసి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నారు. అవసరమైన వారందరికీ కళ్లద్దాలు, మందులు పంపిణీ చేస్తున్నారు.

ప్రతి శిబిరంలో 500 మందికి పైనే వైద్య సేవలు..

ప్రతి సచివాలయ పరిధిలో శిబిరానికి 500 మందికి పైగానే వైద్య సేవలు పొందుతున్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ప్రజారోగ్యంపై శ్రద్ధ చూపలేదు. పల్లెల్లోనే వైద్య నిపుణులు మెరుగైన వైద్య సేవలందిస్తుండడంతో ప్రజల నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

రెండో విడత జగనన్న సురక్ష ద్వారా ప్రజలు పొందిన వైద్యసేవలు ఇలా..

నియోజకవర్గం	వైద్య సేవలు పొందిన ప్రజలు	పంపిణీ చేసిన కళ్లఅద్దాలు
ఉరవకొండ	32,550	200
కళ్యాణదుర్గం	29,100	150
రాయదుర్గం	28,752	175

ఉచితంగా అద్దాలు..



కంటి సమస్య ఉండేది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించినప్పుడు శిబిరానికి వెళ్లాను. నిపుణులు పరీక్షించారు. ఉచితంగా కళ్లద్దాలు ఇచ్చారు. ఇప్పుడు కంటి చూపు మెరుగుపడింది. ప్రభుత్వం ఉచితంగా వైద్య సేవలందించడం పేదలకు ఎంతో మేలు జరుగుతోంది.
– బోయ నాగభూషణ, జల్లిపల్లి, కూడేరు మండలం

పల్లెల్లోనే వైద్యసేవలు



నాకు కుడికాలుకు గాయమైంది. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వెళ్లాను. వైద్యులు పరీక్షించి, మందులు ఇచ్చారు. ప్రస్తుతం గాయం నయమైంది. గతంలో ఏ ప్రభుత్వం ఇలా ప్రజల వద్దకే వచ్చి వైద్య సేవలు అందివ్వలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు.
– ఇమామ్ సాబ్, కైరేవు, శెట్టూరు మండలం

పైసా ఖర్చు లేదు



గ్రామంలోనే హెల్త్ సెంటర్ ఉంది. 104 ద్వారా వైద్య సేవలందిస్తున్నారు. మళ్లీ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలందిస్తున్నారు. బీపీ, షుగర్ పరీక్షలకు మండల కేంద్రానికి వెళ్లాల్సిన పని లేదు. పైసా ఖర్చు లేకుండా గ్రామంలో వైద్య సేవలందుతున్నాయి. ప్రభుత్వం ప్రజారోగ్యంపై శ్రద్ధ చూపుతోంది.
– జానమ్మ, కమ్మూరు, కూడేరు మండలం

మంచి చేశాం... మళ్లీ ఆశీర్వదించండి


కురాకులతోటలో వైఎస్సార్‌సీపీ మేలును వివరిస్తున్న ఎంపీ తలారి రంగయ్య


కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

- ఎంపీ, సమన్వయకర్త రంగయ్య

కళ్యాణదుర్గం: పార్టీలకతీతంగా అన్ని వర్గాల వారికీ లక్ష్యం కంటే అధికంగా మంచి చేశాం, సంక్షేమ పథకాలను విరివిగా అందించాం..వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య కోరారు. శనివారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని కురాకుల తోట, ఒంటిమిద్ది గ్రామాల్లో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు.

ప్రతి ఇంటికీ పథకాలు వర్తింపు..

ఎంపీ మాట్లాడుతూ భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు ఎన్నడూ లేని విధంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలదరికే చేర్చామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ కాలెండర్‌తో పేదలకు మంచి రోజులు వచ్చాయన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పొందిన లబ్ధి, వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన లబ్ధి తేడాలను ప్రజలు గుర్తించాలని ఎంపీ సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, జేసీఎస్ కన్వీనర్లు అర్చన, ఆంజనేయులు, స్థానిక కౌన్సిలర్ సురేష్,సీనియర్ నాయకులు సుధీర్, తిరుమల వెంకటేశులు, గోళ్ల సూరి, నరేంద్రరెడ్డి, రేవన్న, బిక్కిహరి, హేమ, స్థానిక నాయకులు గోపాల్, కిరీటి, రాము, ఎర్రిస్వామి, మంజు, వన్నూరుస్వామి, నారాయణ, పలువురు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

మున్సిపాలిటీ పరిధిలోని కురాకులతోటలో ఆంజనేయ స్వామి ఆలయానికి ఎంపీ తలారి రంగయ్య శనివారం భూమిపూజ చేశారు. టీటీడీ నిధుల నుంచి ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు మంజూరయ్యాయి.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కురాకుల తోటలో మూడు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. శనివారం తలారి రంగయ్య ఆధ్వర్యంలో తంబూరి నారాయణ, రాచగొర్ల పెద్ద రంగన్న, తంబూరి వెంకటేశులు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి.

వలంటీర్ల సేవలు దేశానికే ఆదర్శం




వలంటీర్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, కార్యక్రమానికి హాజరైన వలంటీర్లు

- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: ప్రభుత్వానికి ప్రజలకు వారథులుగా వలంటీర్లు పని చేస్తున్నారని, వలంటీర్లు సేవలు దేశానికే ఆదర్శమని మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ సమన్వయకర్త వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం విడపనకల్లులో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. వి.కొత్తకోట,విడపనకల్లు, కరకముక్కల, జనార్దనపల్లి, మాళాపురం, వేల్పుమడుగు, పాల్తూరు,పెద్దకొట్టాలపల్లి తదితర గ్రామాల్లోని వలంటీర్లు 286 మందికి పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఎంపీపీ కరణం పుష్పావతి అధ్యక్షత వహించారు.

ఎలక్షన్ జోకర్ కేశవ్..

ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఎన్నికలకు మూడు నెలలు ఉండగా జోకర్‌లా నియోజకవర్గంలో కనబడతారని, ఆయన్ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే విశ్వ అన్నారు. ఎంత సేపూ జగన్ పరిపాలనపై బురద జల్లే మాటలు తప్పా నియోజకవర్గ ప్రజల సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కేశవ్‌కు ఉరవకొండ నియోజకవర్గ ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయమన్నారు. అనంతరం సేవావజ్ర, సేవా రత్న, సేవామిత్ర పురస్కారాలు అందుకున్న వలంటీర్లను మాజీ ఎమ్మెల్యే విశ్వ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి,జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న, భీంరెడ్డి, భీంరావు, సర్పంచులు రామాంజనరెడ్డి ,జయసింహ, మోదుపల్లి రామాంజనేయులు, ఎంపీటీసీ తిమ్మారాజు, మాజీ జెడ్పీటీసీ సింగాడి తిప్పయ్య, కోఆప్షన్ సభ్యులు లతీఫ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బి.సుంకన్న, దేశాయ్ చంద్రనాథ్, రోజా,రఘురాం, ఎంపీడీఓ కొండయ్య, కురుబ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు బాషా, మునాఫ్, సోమయ్య, రామకృష్ణ, రమ్య, లలిత, ఎంపీటీసీలు , సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

ఉరవకొండ: ఉరవకొండలో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని చేనేత విభాగం నేతలు శనివారం విస్తృత ప్రచారం చేశారు. పట్టణ కన్వీనర్ కొత్తపల్లి హరి, రాష్ట్ర నాయకులు సాధు కుళ్లాయిస్వామి, చెంగల మహేష్, గట్టు ఎర్రిస్వామి, మిడతల చంద్రమౌళి, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. నాయకులు నిమ్మల వెంకటరమణ, కాసుల ఆంజనేయప్రసాద్, వెల్పులవాసు, శంకర్, విశ్వనాథ్, రాజు, రామన్న, లక్కా ఎర్రిస్వామి, ఉట్టిమహేష్, చెంగల సంజీవ, ఉట్టి ధనంజయ పాల్గొన్నారు.

వజ్రకరూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని వడ్డెర్ల విభాగం నాయకులు కోరారు. శనివారం పందికుంట, రాగులపాడు, వజ్రకరూరులో వైఎస్సార్‌సీపీ వడ్డెర్ల విభాగం నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేశారు. కూడేరు పీఏసీఎస్ అధ్యక్షుడు గంగాధర్, వడ్డెర విభాగం నాయకులు భీమేష్, బాబు, హంపయ్య, మల్లికార్జున, రామన్న, హరి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా బ్రహ్మరథోత్సవాలు


బెళుగుప్పలో సీతారాముల పల్లకీని మోస్తున్న భక్తులు


అప్పిలేపల్లిలో అంజన్న రథోత్సవం

బెళుగుప్ప: మండలంలోని శ్రీరంగాపురం రంగనాథస్వామి తిరుకళ్యాణోత్సవాలు శనివారం కనుల పండువగా జరిగాయి. కల్యాణోత్సవం సందర్భంగా ఆలయంలోని మూలవిరాట్‌కు తెల్లవారుజాము నుంచి శుద్ధి పుణ్యావాచం, కలశపూజ, నవగ్రహ, నారాయణ హోమాలు నిర్వహించారు. అమ్మవార్లు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి భక్తుల నడుమ బ్రహ్మముహూర్తంలో కల్యాణోత్సవం జరిపించారు. సర్పంచ్ సాహితీరెడ్డి, భర్త మారుతిరెడ్డి, గ్రామ పెద్దలు, ఆలయ సేవాకమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం తిరుకల్యాణోత్సవంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాథుడి ఉత్సవ విగ్రహాలతో కూడిన ప్రభోత్సవాన్ని వీధుల గుండా ఊరేగించారు.

కమనీయం..రాములోరి రథోత్సవం

కళ్యాణదుర్గం: పట్టణంలోని కోటవీధిలో వెలసిన పట్టాభిరామస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. శనివారం ఉదయం పట్టాభిరాముడిని ప్రత్యేకంగా అలంకరించి,పూజలు చేశారు. రథోత్సవం సందర్భంగా ఎంపీ తలారి రంగయ్య పూజలు చేశారు. అనంతరం ఎంపీ రంగయ్య రథాన్ని లాగుతూ భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

రేణుకా యల్లమ్మదేవి రథోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని భంభంస్వామి ఏరియాలో వెలసిన శ్రీసవదత్తి రేణుకా యల్లమ్మ దేవి రథోత్సవాన్ని శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు మహా రథోత్సవాన్ని జరిపారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరయ్యారు.


బెళుగుప్పలో ఆంజనేయస్వామి రథోత్సవాన్ని నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వైభవంగా ఆంజనేయస్వామి రథోత్సవం

బెళుగుప్ప: బూదిగుమ్మ క్షేత్రంలో అంజయనేయ స్వామి రథోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఈఓ శోభ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి సోదరుడు, ఉరవకొండ వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ మమత, సర్పంచ్ రామకృష్ణమ్మ, ఎంపీటీసీ వీరబొమ్మన్న, గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు రథాన్ని లాగారు. కూడేరు సీఐ శివరాముడు, బెళుగుప్ప ఎస్ఐ శివ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం గంగాహారతి తిరునాళ్ల కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు, ఈఓ శోభ తెలిపారు. బూదిగుమ్మ దేవస్థానాల కమిటీల చైర్మన్లు తిమ్మారెడ్డి, ఈశ్వరమ్మ, ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు జయన్నస్వామి, గోవిందరెడ్డి, కేశవరెడ్డి, జయరామిరెడ్డి, దొణతిమ్మారెడ్డి, ఎల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, టీకే కేశవరెడ్డి, రామసాగరం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనవనారసింహ రథోత్సవం




అశేష జనవాహిని మధ్య సాగుతున్న బ్రహ్మరథోత్సవం, విశేషాలంకరణలో లక్ష్మీనవనరసింహస్వామి

రాయదుర్గం రూరల్: మల్లాపురం విప్రమలై కొండల్లో వెలసిన లక్ష్మీ నవనారసింహస్వామి బ్రహ్మరథోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, రథాంగ హోమం చేశారు. 8.15 గంటలకు మడుగుతేరు, మధ్యాహ్నం 2 గంటల వరకు బ్రహ్మరథోత్సవం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, సతీమణి యశోదమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనవనరసింహ స్వామి బ్రహ్మరథోత్సవానికి రాయదుర్గం పరిసర ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ శిల్ప, కౌన్సిలర్లు, టౌన్ కన్వీనర్ అరవా శివప్ప, మల్లాపురం , మెచ్చిరి సర్పం చులు కాపు వెంకటమ్మ, ఊలెమ్మ , మల్లాపురం చంద్ర, మెచ్చిరి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


సతీమణితో కలిసి రథోత్సవాన్ని తిలకిస్తున్న రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

వజ్రకరూరు: మండల కేంద్రంలో శనివారం రాత్రి శివమాలధారులు శివలింగాన్ని ఊరే గించారు. అంతకుముందు నగరేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

సంక్షిప్త సమాచారం

27న సర్వసభ్య సమావేశం

విడపనకల్లు: ఈనెల 27న మండల సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండయ్య, ఎంపీపీ కరణం పుష్పావతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఉమ్రా యాత్ర పవిత్రమైనది

రాయదుర్గంటౌన్: ఉమ్రా యాత్ర (మక్కా, మదీనా) పవిత్రమైనదని ప్రభుత్వ ఖాజీ సైపుల్లా పేర్కొన్నారు. పట్టణం నుంచి ఉమ్రా యాత్రకు వెళ్తున్న మక్కా మసీదు యూత్ ఆర్గనైజింగ్ అధ్యక్షుడు మహమ్మద్‌రఫీక్, మక్కా మసీదు కమిటీ సభ్యుడు అబ్దుల్ సత్తార్‌ను హెల్పింగ్స్ హ్యాండ్స్ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు బ్రెడ్ సర్మాస్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు అబుబక్కర్, ఫైరోజ్, ఇనాయత్, అమానుల్లా, కరీం, మజీద్ పాల్గొన్నారు.

ఆడపిల్లలను కాపాడదాం

కూడేరు: ఆడ,మగ ఇద్దరూ సమానమేనని, లింగ వివక్ష చూపొద్దని మండల వైద్యాధికారి సౌమ్యా రెడ్డి సూచించారు. శనివారం 'లింగ వివక్షత నిర్మూలిద్దాం' అంటూ మండల కేంద్రంలోని వీధుల్లో వైద్యసిబ్బందితో కలిసి ర్యాలీ చేశారు. డాక్టర్ సౌమ్యా రెడ్డి మాట్లాడుతూ ఆడ పిల్లలను కాపాడి సృష్టిని రక్షిద్దామన్నారు. లింగ నిర్ధారణ పరీక్ష చట్ట రీత్యానేరమన్నారు. అనంతరం కేజీబీవీలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు రవీంద్ర, యశోద, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఎంఎల్‌హెచ్‌పీ శిరీనా, పార్మసిస్టు వేణుగోపాల్, ఏఎస్ఎంలు చంద్రకళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అవగాహన

ఉరవకొండ: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ రిడ్స్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలాజీ థియేటర్ సమీపంలో వీధి నాటకాల ద్వారా హెచ్ఐవీ, ఎయిడ్స్ పై కళాకారులు శనివారం అవగాహన కల్పించారు. ఎయిడ్స్ టోల్‌ఫ్రీ నంబరు 1097 పై ప్రజలకు శ్రీనివాసులు కళాజాతా బృందం అవగాహన కల్పించింది. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ మహేష్, ఎంఈఏ కిరణ్‌కుమార్, ఏఎస్ఎం వరలక్ష్మి, ఓఆర్ డబ్ల్యూ షకీలా, మౌనిక, తిప్పమ్మలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టీచర్‌కు తీవ్ర గాయాలు

కూడేరు: రోడ్డు ప్రమాదంలో ముద్దలాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని లక్ష్మీదేవి శనివారం తీవ్రంగా గాయపడ్డారు. విధులకు వెళ్లేందుకు అనంతపురంలోని బళ్లారి బైపాస్ రోడ్డు క్రాస్ చేస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. వెంటనే ఆమెను ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. మండల విద్యాధికారి చంద్రశేఖర్ ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు.

గడ్డివామి దగ్ధం

విడపనకల్లు: మండల కేంద్రంలో రసూలమ్మ కాలనీ,కాలువ గడ్డ వద్ద ఉప్పర ఆంజనేయులు అనే రైతుకు చెందిన గడ్డివామి శనివారం దగ్ధమైంది. భారీ మొత్తంలో నష్టపోయినట్లు బాధితుడు వాపోయాడు. వైఎస్సార్‌సీపీ నాయకులు జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న, బీసీ సెల్ నాయకులు కురుబ గిరిబాబు బాధితుడిని పరామర్శించారు.

మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య

గుమ్మఘట్ట: మండలంలోని గోనబావిలో బోయ రోజమ్మ (23) అనే మతిస్థిమితం లేని మహిళ ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. గ్రామానికి చెందిన నాగరాజు, నింగమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. ఇద్దరు కుమారులు. కూలీపనులు చేసుకుని జీవనం చేసేవాళ్లు. రోజమ్మకు మతిస్థిమితం సరిగాలేదు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రోజమ్మ తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

గుమ్మఘట్ట: మండలంలోని వైద్యం గుండ్లపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రామాంజినేయులు (52) గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు,కుమార్తెలు ఉన్నారు. సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాధవరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, అంజి,పాలయ్య పాల్గొన్నారు.

పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

ఉరవకొండ: పశుబీమాను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారిణి విద్య తెలిపారు. శనివారం ఆమిద్యాల గ్రామ పశువైద్యశాలలో వైఎస్సార్ పశుబీమాపై రైతులు, పాడి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పశువైద్యాధికారిణి మాట్లాడుతూ 2 నుంచి 10 ఏళ్ల వయస్సు ఉన్న నాటు ఆవులు, 3 నుంచి 12 ఏళ్ల వయస్సు ఉన్న మేలు జాతి,సంకరజాతి పాడి పశువులు, పాడి గెదేలకు బీమా వర్తిస్తుందన్నారు.

అంజన్నకు అభిషేకం

బొమ్మనహాళ్/ కుందుర్పి/కూడేరు: ప్రసిద్ధి చెందిన నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలకరించారు. మాఘమాసం మూడో శనివారాన్ని పురస్కరించుకొనికూడేరు, బసాపురం, రామదుర్గం, కడదరకుంట, పి.నారాయణపురం, అంతరగంగలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కుందుర్పి మండలంలోని అప్పిలేపల్లి, మలయనూరు గ్రామాల్లో ఆంజనేయస్వామి రథోత్సవం శనివారం నేత్రపర్వంగా సాగాయి.